


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 1-5-2026 పేజీలు : 10




## ఖాజాపూర్ కావేరి ఫ్యాక్టరీ కబ్జాలపై అక్రమాలపై ఎమ్మార్వో దర్యాప్తు

**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 30**
చిన్న శంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో గత 15 ఏళ్లుగా కావేరి స్టీల్ ఫ్యాక్టరీ స్థాపించి సొంత భూమిని కాకుండా ప్రభుత్వ భూమితో పాటు అంబారెడ్డి చెరువు మొత్తం కూడా ఆక్రమించుకున్న వైనం ప్రజలకు అందరికీ అధికారులకు కూడా తెలిసిందే కానీ అధికారుల యొక్క బెదిరింపులకు కానీ ప్రజా ఉద్యమాలకు కానీ ఏమాత్రం కూడా స్పందించకుండా స్టీల్ ఫ్యాక్టరీ యజమాన్యం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఎవరేం చేసుకుంటారు అన్నట్టు ప్రవర్తించడం శోచనీయం గత రెండు నెలల క్రితం నుండి కూడా స్థానిక ఎమ్మార్వో ఫ్యాక్టరీ తన స్థలంనే కాకుండా అంబారెడ్డి చెరువును పూర్తిగా ఆక్రమించుకొని హద్దులు పాతుకొని అందులోనే దంపు మాలినాలు వేయడమే కాకుండా రహదారి కూడా చెరువు నుండే ఎఫ్టీఎల్ నుండే చేస్తున్నట్టు ఆధారాలు సాక్ష్యాలు ఉన్నా కానీ అధికారులు నోటీసులు ఇచ్చిన ఇంతవరకు కూడా ఏమాత్రం జంకకుండా తన పని తాను చేసుకో వెళ్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యం తురక˘మైన ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది స్థానిక ఎమ్మార్వో మాలతి ఇరిగేషన్ అధికారులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి దంపు ప్రాంతాలను పరిశీలించి యజమాన్యానికి

మిగతా 4లో...




## పెయిన్ కిల్లర్స్ వాడటంలో ప్రజలు
# జాగ్రత్తలు వహించాలి

- మోతాదు పెరిగితే మూత్రపిండాలు దెబ్బతింటాయ్
- డాక్టర్ల సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్లను వాడొద్దు
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం
- అందోలును 'హెల్త్ హబ్'గా అభివృద్ధి చేస్తున్నాం
- డాకూరులో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన సందర్భంగా వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్



**అందోలు, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):**
ప్రజలు నొప్పుల నివారణ కోసం వాడే పెయిన్ కిల్లర్స్ విషయంలో జాగ్రత్తలు వహించాలని, మోతాదుకు మించి పెయిన్ కిల్లర్స్ వాడితే మూత్రపిండాలు దెబ్బ తినే అవకాశం ఉంటుందని డాకూర్ లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ సందర్భంగా మంత్రి దామోదర అన్నారు. అందోలు మండలంలోని డాకూర్ గ్రామంలో ధర్మశాస్త్ర ఫౌండేషన్ – సహార హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు.

మిగతా 3లో...



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సదాశివపేట మున్సిపల్ బిల్ కలెక్టర్ !

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టపడ్డాడు సదాశివపేట బిల్ కలెక్టర్. తన ఇంటి ఆస్తి పన్నును అతను రెగ్యులర్ గా చెల్లించలేదు. తీరా చూస్తే.. ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను లక్షకు పైగా దాటింది. అధికారులు ఏమైనా తగ్గిస్తే తాను తక్షణమే ఆ సొమ్మును కట్టేస్తానంటూ మున్సిపల్ కార్యాలయంలో పని చేసే బిల్ కలెక్టర్‌ను ఆశ్రయించాడు.

మిగతా 3లో...

# ఘనంగా శ్రీ బీరప్ప స్వామి కామరాతి
# కళ్యాణ మహోత్సవం..జాతర ఉత్సవాలు

**రాయికోడ్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవాలు మరియు జాతర అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి . స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా ఈ ఉత్సవాలు మే 6 వరకు ఘనంగా జరుగనున్నాయి. గ్రామ పెద్దలు, కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలు భక్తి, ఆనందాలతో నిండుగా కొనసాగనున్నాయి. ఉత్సవాల ముఖ్య కార్యక్రమాలు:మైలలు తీయుట, మంద పోచమ్మకు ప్రత్యేక పూజలు,గంగకు వెళ్లడం, బోనం తీయుట,బీరప్ప లగ్న బోనాలు, భారీ అన్నదానం, మే 3 ప్రధాన ఘట్టం -- శ్రీ బీరప్ప స్వామి -- కామరాతి కళ్యాణం ఉదయం 11:35 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహణ, అనంతరం అన్నదానం,మే 04: నాగవెల్లి వేషాలు, కథా గానం,మే 05: గొర్రె పిల్లల లగ్నాలు, సల్లలు,మే 06: కడుపలు కడుగుట, బీర్లవాళ్ల వెళ్లుటతో ఉత్సవాల ముగింపు. గ్రామ కురుమ సంఘం, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు భక్తులందరినీ ఈ జాతర మహోత్సవానికి అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి పుణ్యఫలాన్ని పొందాలని ఆహ్వానిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. భక్తి, సంప్రదాయం, సంస్కృతి కలగలిపిన ఈ మహోత్సవం ప్రాంతీయంగా విశేష ఆకర్షణగా నిలవనుంది.

# క్రిష్ణాపూర్ గ్రామంలో కుస్తీ పోటీలు



**కల్హే ర్. 30.ఏప్రిల్. ప్రజాజ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కృష్ణాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాల పోచమ్మ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలను తిలకించి గెలుపొందిన విజేతలకు ఆశీర్వాదం ఇవ్వాలని కృష్ణాపూర్ సర్పంచ్ శశికళ తుకారం తెలిపారు. ఈ కుస్తీ పోటీల్లో తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక మల్లయోధులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలో భాగంగా చివరికి కుస్తీదారులకు రూ. 5,000 నగదు బహుమతి ఉంటుందని తెలిపారు. కుస్తీ పోటీలకు పరిసర ప్రాంత ప్రజలు తండోపతండాలుగా వచ్చి కుస్తీ పోటీలను తిలగించారు గెలుపొందిన బిజేపిలకు స్థానిక సర్పంచ్ శశికళ బహుమతులను అందజేశారు

# ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే




నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 30: తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఉదయం ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలందరికీ ప్రాధాన్యత క్రమంలో ఇళ్లు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని, నియోజకవర్గ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను మంత్రుల దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే మా ప్రభుత్వ ధ్యేయమన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు

## పార్టీ బలోపేతమే నా లక్ష్యం - పట్లూరి నాగరాజు గౌడ్



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** నాపై నమ్మకం ఉంచి సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి, మా ప్రియతమ నాయకుడు టిపిసిసి వర్కింగ్ ప్రటిపిసిసి జగ్గారెడి కి, టీజీఐఐసీ చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి కి, చేర్యాల అంజన్న కి,సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి కి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు ... నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుం టున్నాను.సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా విధి నిర్వహణలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో అందరి సహాయ సహకారాలు ఉంటాయని ఆశిస్తున్నాను. ఇకముందు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో అందరినీ కలుపుకుంటూ పోతూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి రూ.300 కోట్లు కేటాయించాలని వినతి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 30:** నారాయణఖేడ్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం రూ. 300 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును కోరారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలో బంధువుల వివాహ వేడుకలో పాల్గొన్న ఆయనను స్థానిక అతిథిగృహం వద్ద ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారుల పురోగతికి ప్రత్యేక నిధులు అవసరమని వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుఖాన్, మహేష్ చౌహాన్, సుబుర్, మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, సర్పంచ్ నారాయణ జాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# షీ టీమ్ ఆధ్వర్యంలో భద్రతా చట్టాలపై అవగాహన




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 30:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు షీ టీమ్ ఎస్సై పూలభాయ్ అన్నారు. గురువారం మానూర్ మండలంలోని బోరంచ గ్రామం శ్రీ నల్లపోచమ్మ దేవస్థానం ఆవరణలో భద్రతా చట్టాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్ బృందాలు నిరంతరం చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. పితృస్వామ్య వ్యవస్థ, లింగ వివక్ష, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, బాలల రక్షణ చట్టాలు, మహిళల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు, ఫేక్ అకౌంట్లు, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ వేధింపులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సంగారెడ్డి షీ టీమ్ నంబర్ 8712656772లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానూర్ పోలీస్ అధికారులు, షీ టీమ్ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**5 వేల రూపాయల జరిమానా**


**సమర్థవంతమైన దర్యాప్తుతో శిక్ష ఖరారు**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30 :**
మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 నవంబర్ 19న జరిగిన హత్య కేసులో నిందితుడు సూరజ్‌కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. గీత ప్యానల్ ప్రొడక్ట్ కంపెనీలో పనిచేస్తున్న సూరజ్, రజిని దేవి అక్కడే నివసిస్తూ జీవనం సాగించేవారు. వీరి మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో 2023 నవంబర్ 19న ఆవేశానికి లోనైన సూరజ్, రజిని దేవిని చీరతో గొంతు బిగించి హత్య చేసి పారిపోయాడు. ఈ ఘటనపై కంపెనీ ప్రతినిధి ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి కేసు నమోదు చేశారు. అప్పటి తూప్రాన్ సీఐ శ్రీధర్ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, అన్ని సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం ప్రస్తుత దర్యాప్తు అధికారి రంగా కృష్ణ కోర్టులో సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించడంతో, కోర్టు నిందితుడికి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై విట్టల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సహకరించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా మండల టాపర్ కు సన్మానం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:**
మండల పరిధిలోని అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన తుడుం కళ్యాణ్ కుమార్ పదవ తరగతి లో 572 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. ఈ విషయం తెలుసుకున్న దళిత నాయకులు మండల టాపర్ కు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కళ్యాణ్ ను ఉద్దేశించి దళిత నాయకులు డా.సాయిలు మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో అచ్చన్న పల్లి గ్రామంలో జన్మించిన కళ్యాణ్ కుమార్ అవకాశాలు లేకున్నా వాటిని అందిపుచ్చుకొని సుమారు రోజుకు నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి ఎలకుర్తి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి తిరిగి అచ్చనపల్లి కి కాలినడకన ప్రయాణమై రోజుకు ఎనిమిది కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి విద్యను అభ్యసించి, పేదరికాన్ని జయించాడు. కళ్యాణ్ కుమార్ ప్రదర్శించిన ఈ అత్యుత్తమ ప్రతిభను ప్రశంసిస్తూ ఆయన ప్రతిభను అందరూ కొనియాడుతున్నారని అన్నారు. పేదరికానికి విద్య అడ్డురాదని చెప్పడానికి ఒక మంచి ఉదాహరణ కళ్యాణ్ కుమార్ అని అన్నారు. కళ్యాణ్ కుమార్ తండ్రి అశోక్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తంప్లూర్ ఎల్లన్న,సీనియర్ విలేఖరి భాగయ్య , పాత్రికేయులు కొటంగారి శంకరయ్య,చింత దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపూర్ కావేరి ఫ్యాక్టరీ కబ్జాలపై అక్రమాలపై ఎమ్మార్వో దర్యాప్తు







**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 30**
చిన్న శంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో గత 15 ఏళ్లుగా కావేరి స్టీల్ ఫ్యాక్టరీ స్థాపించి సొంత భూమిని కాకుండా ప్రభుత్వ భూమితో పాటు అంబారెడ్డి చెరువు మొత్తం కూడా ఆక్రమించుకున్న వైనం ప్రజలకు అందరికీ అధికారులకు కూడా తెలిసిందే కానీ అధికారుల యొక్క బెదిరింపులకు కానీ ప్రజా ఉద్యమాలకు కానీ ఏమాత్రం కూడా స్పందించకుండా స్టీల్ ఫ్యాక్టరీ యజమాన్యం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఎవరేం చేసుకుంటారు అన్నట్టు ప్రవర్తించడం శోచనీయం గత రెండు నెలల క్రితం నుండి కూడా స్థానిక ఎమ్మార్వో ఫ్యాక్టరీ తన స్థలంనే కాకుండా అంబారెడ్డి చెరువును పూర్తిగా ఆక్రమించుకొని హద్దులు పాతుకొని అందులోనే డంపు మాలినాలు వేయడమే కాకుండా రహదారి కూడా చెరువు నుండే ఎఫ్టీఎల్ నుండే చేస్తున్నట్టు ఆధారాలు సాక్ష్యాలు ఉన్నా కానీ అధికారులు నోటీసులు ఇచ్చిన ఇంతవరకు కూడా ఏమాత్రం జంకకుండా తన పని తాను చేసుకో వెళ్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యం తురకమైన ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది స్థానిక ఎమ్మార్వో మాలతి ఇరిగేషన్ అధికారులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి డంపు ప్రాంతాలను పరిశీలించి యజమాన్యానికి ఇదివరకు రెండు నోటీసులు ఇచ్చామని అయినా కానీ అంబర్ రెడ్డి చెరువు లోని ఎఫ్.టి.ఎల్ మరియు బఫ్ జోన్లను ఆక్రమించుకున్న వైనం పై సీరియస్ గా చర్యలు తీసుకుంటామని తెలిపారు పదిహేను రోజులు గడువులో డంప్యార్డ్లను తీసేయకుండా హద్దులు తొలగించకుంటే సీరియస్‌గా కేసుచేస్తామని ఆమె హెచ్చరించారు

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల పరిహారం

**టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**



**కొండాపూర్ ప్రజా జ్యోతి**
కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గత సంత్సరం ప్రమాదవాశత్తు కరెంటుషాక్ తో చాకలి మాణయ్య మరియు అతని కుమారుడు వెంకటేష్ చనిపోయారు.కాగా చనిపోయిన బాధిత కుటుంబానికి విద్యుత్ శాఖ నుండి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున మొత్తం 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ యొక్క నష్టపరిహారాన్ని విద్యుత్ శాఖ తరుపున టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా మణయ్య భార్య మంజులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ డి ఈ వీరా రెడ్డి.ఏ ఈ కొండాపూర్ సిద్ధిరజ్,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు , మాజీ పిఏసియస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్, నాగిరెడ్డి,శ్రీశైలం, ఆంజనేయులు,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ శివధర్ రెడ్డి వీడ్కోలులో జిల్లా ఎస్పీ



**మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30 :**
తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. సహచర ఐపీఎస్ అధికారులతో కలిసి డీజీపీకి సాదర వీడ్కోలు పలికారు. రాష్ట్ర పోలీసు శాఖ అభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు శివధర్ రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వం పోలీసు శాఖకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## పరికిబండ ముదిరాజ్ సంఘం ఎన్నిక

**మనోహరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)**



మనోహరాబాద్ మండలం పరికిబండ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులు గా ఏమ మల్లేష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు గా తలారి రమేష్ ముదిరాజ్ కార్యదర్శిగా చెంది అర్జున్ ముదిరాజ్, కార్యవర్గం సభ్యులుగా చింతల మహేష్, పిట్ల శేఖర్,గోసు సత్యనారాయణ, చింతల ప్రశాంత్, బౌరంపేట పెద్ద కృష్ణ, తలారి సిద్ధిరాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను సొసైటీ ఎలక్షన్ అధికారి రామా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, చింతల ఆనంద్ ముదిరాజ్, మడుగు పెంటేష్ ముదిరాజ్, పిట్ల కృష్ణ ముదిరాజ్,ఏమ నాగరాజు ముదిరాజ్, పిట్ల ఆంజనేయులు ముదిరాజ్, మడుగు ఆంజనేయులు ముదిరాజ్, మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కవిత పార్టీకి 'టీఆర్ఎస్' పేరు ఖరారు

**కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన**

**జిల్లా నాయకుల్లో హర్షం**

**కవిత ను కలిసిన జిల్లా నాయకుడు రమేష్ గౌడ్**

మెదక్ హవేలిఘనపూర్ (ప్రజాజ్యోతి)ఏప్రిల్ 30 :



మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కేంద్ర ఎన్నికల సంఘం బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఆమె ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీకి "తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)" పేరును అధికారికంగా కేటాయిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారులు బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి చేరుకుని పార్టీ పేరుకు అనుమతి మంజూరు చేసిన లేఖను అందజేశారు. ఈ పరిణామంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ లోని తన నివాసం లో కవిత ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ జిల్లా నాయకుడు వీరప్పగారి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీకి అధికారిక గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని అన్నారు. త్వరలో పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల సమస్యలపై ప్రతిపక్ష హోదాలో పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యపై గళమెత్తి పోరాడేందుకు పార్టీ కట్టుబడి ఉందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ లక్ష్యమని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## అలరించిన 'డిగ్రీ' వేడుకలు..




నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు గురువారం కన్నుల పండువగా జరిగాయి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ శివకుమార్ హాజరయ్యారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలని ఆయన సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ విజ్ఞప్తి మేరకు.. కళాశాల భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా, ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా విద్యాధికారిగా రాజు

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 30 :



మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) గా రాజును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీఈవోగా విధులు నిర్వహించిన విజయ గురువారం ఉద్యోగ విరమణ చేయడంతో ఆమె స్థానంలో కామారెడ్డి డీఈవో (ఎఫ్ ఏ సి )గా పని చేస్తున్న రాజుకు మెదక్? జిల్లా విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్?ఏసీ) అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# జిల్లా కిక్ బాక్సింగ్ అధ్యక్షుడిగా వరగంటి పూర్ణచందర్

**జిల్లా నుంచి రామాయంపేట నుండి కూడా క్రీడాకారులను తయారు చేస్తాం**

**ప్రతిరోజు క్రీడాకారులకు కిక్ బాక్సింగ్ ప్రాక్టీస్**







ప్రజా జ్యోతి రామయంపేట ఏప్రిల్ 30

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతున్న కిక్ బాక్సింగ్ క్రీడను రామాయంపేట మరియు మెదక్ జిల్లాలో కూడా అభివృద్ధి చేస్తూ విద్యార్థులు తయారు చేస్తున్నట్లు నూతనంగా జిల్లా కిక్ బాక్సింగ్ అధ్యక్షునిగా ఎన్నికైన వరగంటి పూర్ణచందర్ అన్నారు గురువారం రామన్నపేట పట్టణంలోని వసుధ రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా కిక్ బాక్సింగ్ జిల్లా ఎన్నికలు నిర్వహించినట్లు అయినా ఒక ప్రకటనలో తెలిపారు అధ్యక్షుడిగా వరగంటి పూర్ణచందర్ జనరల్ సెక్రెటరీగా నాగరాజు చైర్మన్ గా ఎం శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం శంకర్ ప్రసాద్ శేఖర్ జాయింట్ సెక్రటరీగా సాయికిరణ్ సందీప్ ధనుష్ సలహాదారుగా రవి కోశాధికారిగా వి శ్రీనివాస్ ఎన్నికయ్యారు ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా రాష్ట్ర అబ్జవర రామాంజనేయులు నిర్వహణ అధికారి రాజు డివైస్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దాలి: డివైఎస్ఓ రమేష్

**కిక్ బాక్సింగ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



నర్సాపూర్/మెదక్ (ప్రజాజ్యోతి)

జిల్లాలోని యువ క్రీడాకారుల అద్భుత ప్రతిభను గుర్తించి, వారిని జాతీయ స్థాయి విజేతలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నూతన కమిటీ పని చేయాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి (డివైఎస్ఓ) రమేష్ పిలుపునిచ్చారు. గురువారం రామాయంపేట పట్టణ కేంద్రంలోని వసుధ హోటల్‌లో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ మెదక్ జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం కోలాహలంగా జరిగింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూర్ణ చందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సాపూర్ మండలానికి చెందిన నాగరాజు (జనరల్ సెక్రెటరీగా), గోపాల్ (వైస్ ప్రెసిడెంట్), శేఖర్ (జాయింట్ సెక్రటరీగా) కీలక బాధ్యతలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా క్రీడా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరుగున పడి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ కమిటీ ఒక వారధిలా పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నూతన సభ్యులు మాట్లాడుతూ.. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అజం, సిద్దార్థ్, ధనుష్, సాయికుమార్, శివ కృష్ణ గౌడ్, రవి, శంకర్ ప్రసాద్, సురేష్, సందీప్, శ్రావిక, మాధురి, ప్రశాంత్ మరియు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# పోచంరల్ గ్రామానికి బస్సులు.. లేక ప్రజల ఇబ్బందులు



హవెలి ఘనపూర్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్30

మండల పరిధిలో ని పోచమ్మ రల్ గ్రామానికి బస్సులు లేక ప్రజలు అవస్థలుపడుతున్నారు. 765(ఎ) హైవే రహదారి గ్రామం పక్క నుండి ఏర్పాటు కావడంతో పోచమ్మరాల్ గ్రామానికి బస్సులు రావడం లేదు. గ్రామానికి బస్సులు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇంటర్ డిగ్రీ కళాశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైవే రహదారి నుండి బస్సులు వేలుతున్న మా గ్రామానికి రెక్వెస్ట్ స్టాప్ ఉన్న బస్సులు ఆగడం లేదని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు లు ఆర్టీసీ డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేసినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని వారు అన్నారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ అవసరాల కోసం పట్టణాలకు వెళ్లడం కష్టంగా మారింది. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళేవారికి రోగులు ఆసుపత్రులకు చేరుకోవడంలో ఆలస్యం అవుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లడానికి సరైన రవాణా లేక నష్టపోతున్నమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం రోజుకు కొన్ని బస్సులను గ్రామం నుండి నడపాలని విజ్ఞప్తి చేశారు.